ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది:30.04.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. గచ్చిబౌలి స్టేడియంలో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ సమ్మిట్ ఈ ఉదయం ప్రారంభమైంది.
2. ప్రాణహీత చేవెళ్ల ఎత్తిపోతల పథకంలో భాగంగా తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.
3. హైదరాబాద్ మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.
4. రాష్ట్రంలో 7వేల 700 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు మే 10న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు వెల్లడించారు.

--------------------------------

**యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషస్ స్పోర్ట్స్**

గచ్చిబౌలి స్టేడియంలో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ సమ్మిట్ నిర్వహిస్తున్నారు. ఈ సదస్సులో పాల్గొన్న... ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా ఈ సంస్థ ఒక పవర్‌హౌస్‌లా పనిచేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**బైట్ – జితేందర్ రెడ్డి**

అనంతరం క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ... ఒలింపిక్ స్వర్ణమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు.

**బైట్ – శివసేనారెడ్డి**

ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోని బాల దేవి, ప్రముఖ క్రీడా కారులు పుల్లెల గోపీచంద్, ముఖేష్, ఇస్మాయిల్ బేగ్, జె.జె. శోభ పాల్గొన్నారు.

**పీటీసీ – హైదరాబాద్**

-----------------------------------

**తుమ్మిడిహెట్టి**

ప్రాణహిత-చేవెళ్ల ఎత్తిపోతల పథకంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలోని తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించి 100 టీఎంసీల నీటిని ఎల్లంపల్లికి మళ్లించే ప్రతిపాదనకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదముద్ర వేశారు. తుమ్మిడిహెట్టిపై నిన్న జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రలో పెద్దగా ముంపు ప్రభావం ఉండదని, ఎక్కడైనా ముంపు వాటిల్లితే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, మహారాష్ట్రతో వెంటనే సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. అక్కడ బీజేపీ ప్రభుత్వం ఉన్నందున కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సాయం తీసుకోవాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ముఖ్యమంత్రి సూచించారు.

**డెస్క్**

---------------------------------

**మెట్రో రైలు**

ఇప్పటివరకు ఎల్ అండ్ టి నియంత్రణలో ఉన్న మెట్రో రైలును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ద్వారా హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-1ను స్వాధీనం చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని రోజులుగా చర్చలు జరిపింది. ఈ నేపథ్యంలో, హెచ్ఎంఆర్ఎల్ ఛైర్మన్. తెలంగాణ ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణారావు, మహానగర ప్రాంతం, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ తో పాటు.. ఎల్ అండ్ టి, ఎల్‌టిఎంఆర్‌హెచ్ఎల్

ప్రతినిధులు నిన్న హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో సమావేశమయ్యారు. వాటా కొనుగోలు ఒప్పందం ప్రకారం, ప్రభుత్వం 1,461 కోట్ల రూపాయల పైచిలుకు విలువైన 100 శాతం ఈక్విటీలను స్వాధీనం చేసుకుంది.

**ఎస్ఎస్డీ**

----------------------------

**మోదీ టూర్**

రాష్ట్రంలో 7వేల 700 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు మే 10న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు వెల్లడించారు. ఆ రోజు మధ్యాహ్నం ప్రధానమంత్రి బెంగళూరు నుంచి హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని అక్కడే అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని తెలిపారు. తర్వాత పరేడ్ మైదానానికి చేరుకుని 'జనాగ్రహ' సభలో పాల్గొంటారని చెప్పారు.

**డెస్క్**

--------------------------------

**DGP**

తన 32 ఏళ్ల పోలీస్ జీవితంలో అనేక అనుభవాలు, జ్ఞాపకాలు మిగిలాయని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. ఆయన పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ఈ ఉదయం హైదరాబాద్ పోలీస్ అకాడమీలోని పరేడ్ గ్రౌండ్‌లో పోలీసు ఉన్నతాధికారులు గౌరవ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా శివధర్‌రెడ్డి మాట్లాడుతూ.. తనను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**డెస్క్**

-------------------------------

**హార్ట్‌ఫుల్‌నెస్**

పూజ్య బాబూజీ మహారాజ్ 127వ జయంతి, సిక్కు గురువు గురు తేజ్ బహదూర్ 350వ షహీద్ దివస్‌ను ఈ ఉదయం హైదరాబాద్ శివారులోని కన్హా శాంతి వనంలో ఘనంగా నిర్వహించారు. "ఒకే మానవత్వం – ఒకే హృదయం: శ్రీ గురు తేజ్ బహదూర్ జీ బోధనలు"

అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో  రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ఉత్తరాఖండ్ గవర్నర్, రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ గుర్మిత్ సింగ్, రాష్ట్ర పర్యాటక-సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

డెస్క్

--------------------------

**మంత్రి సీతక్క**

గాంధీజీ ఆదర్శాలతో అవతరించిన కాంగ్రెస్ సేవాదళ్, దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమూల్యమైన పాత్ర పోషించిందని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కొనియాడారు. హైదరాబాద్ లో జరుగుతున్న కాంగ్రెస్ సేవాదళ్ శిక్షణా కార్యక్రమంలో ఈరోజు మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అహింస సిద్ధాంతమే కాంగ్రెస్ పార్టీ బలమని, సేవాదళ్ కూడా అదే మార్గంలో నడవాలని పిలుపిచ్చారు.

డెస్క్

-----------------------------

**పొన్నం**

హుస్నాబాద్ నియోజకవర్గంలో విద్యా, వైద్యం, ఉపాధి, టూరిజం మెరుగుపడాలని ఆశిస్తున్నట్లు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈరోజు హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ భవనాలు నిర్మించే స్థలాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.

**పీటీసీ - సిద్దిపేట**

-----------------------------

**నృసింహ జయంతి వేడుకలు**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా నృసింహ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన నాంపల్లి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవాలయంలో  స్వామి వారి కళ్యాణోత్సవం  వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య

అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...

**బైట్ - ఆది శ్రీనివాస్**

**పీటీసీ – సిరిసిల్ల**

-----------------------------

**జాబ్ మేళా**

ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎల్లుండి నల్గొండలోని న్యాక్ కేంద్రంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు

**పీటీసీ - నల్గొండ**

----------------------------

**నీట్**

మే 3వ తేదీ జరిగే నీట్ పరీక్షకు ఎటువంటి అవాంతరాలు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ఆదేశించారు.

**పీటీసీ – వరంగల్**

------------------------

**ధాన్యం**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళా సంఘాలు చేపట్టిన ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి గత రెండు సీజన్ ల కమీషన్ డబ్బులు గ్రామైక్య సంఘాల ఖాతాల్లో జమ చేశామని, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.గీత ఒక ప్రకటనలో తెలిపారు.

**పీటీసీ - సిరిసిల్ల**

------------------------

**రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు**

ఆసిఫాబాద్ జిల్లాలో ఈరోజు రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు కార్యక్రమం ఆసిఫాబాద్ మండలంలో ప్రారంభం అయ్యింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నేటి నుండి వచ్చే నెల 23వ తేదీ వరకు ఈ కార్యక్రమం చేపడుతున్నారు.

ఆసిఫాబాద్ రైతు విజ్ఞాన కేంద్రం నోడల్‌అధికారి డా. మహేష్ ఆధ్వర్యంలో డీఏవో వెంకటి సంధానకర్తగా ఈకార్యక్రమం చేపడుతున్నారు.

**పీటీసీ – ఆసిఫాబాద్**

---------------------------

**అండర్ గ్రౌండ్**

వరంగల్ ప్రజల చిరకాల స్వప్నమైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్‌కు ఇటీవల 5వేల 725 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం కీలక మైలురాయి అని, త్వరలో ఈ పనులు ప్రారంభం అవుతాయని మేయర్ గుండు సుధారాణి తెలిపారు. ఆస్కి, బల్దియా ఆధ్వర్యంలో నగరవ్యాప్త సమగ్ర పారిశుధ్యం, నాయకత్వ అభివృద్ధి, వాతావరణ మార్పులకు తట్టుకునే విధానాలపై శిక్షణ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నేపాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మునిసిపల్ అధికారుల బృందం వరంగల్ నగరాన్ని సందర్శిస్తున్నారు.

**పీటీసీ - వరంగల్**

------------------------

**సలహాదారులు**

తెలంగాణ ప్రభుత్వ బిసి సంక్షేమ శాఖ సలహాదారుగా వి. హనుమంతరావును నియమిస్తూ ప్రభుత్వం ఈ ఉదయం ఉత్వర్వులు జారీ చేసింది. అలాగే, ఈరోజు పదవీ విరమణ పొందుతున్న డీజీపీ శివధర్‌రెడ్డిని ప్రభుత్వ భద్రతా సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

**డెస్క్**

------------------------------